# 18

# ప్రసంగి: జీవితపు వ్యర్థత
# పరమగీతము: ప్రేమ గీతము

**చదువవలసిన అధ్యాయాలు:** ప్రసంగి 1–12; పరమగీతము 1–3, 7, 8.

**శీర్షికలు**

ప్రసంగి గ్రంథం యొక్క పేరు *(ekklesia)*తో ఆరంభమై "సంఘము" లేక "కూడిక" (*tes*) అనే అంతముతో చేర్చబడుతుంది – అంటే వృత్తి లేక ప్రాథమిక పనిని సూచిస్తుంది. "Ecclesiastes" అనేది సాధారణంగా "ప్రసంగి" అని తర్జుమా చేయబడుతుంది, ఇది "Preacher" అనే మాటకు ఉపయోగించే సహజమైన గ్రీకు పదం కాదు. "Ecclesiastes" అనేదానికి అక్షరార్థమైన తర్జుమా "church-man." ఆధునిక సంభాషణలో "సామాన్య సువార్తికుడు" – మామూలుగా ప్రసగించేవాడు కాదు, కాని సందేశాన్ని పంచుకునేవాడు అని చెప్పవచ్చు.

"పరమగీతము" అనే పేరు గ్రంథంలోని తొలి లైను యొక్క హ్రస్వ రూపం: "సొలొమోను రచించిన పరమగీతము." "గీతముల గీతము" అనేదానికి హెబ్రీలో "అత్యుత్తమమైన గీతము" అని వ్యక్తపరచబడుతుంది. సొలొమోను 1005 గీతములు వ్రాశాడు (1 రాజులు 4:32); ఇది అతని ప్రియమైనదైయుండవచ్చు.

**పూర్వ చరిత్ర**

తొలి పఠనంలో, ప్రసంగి అయోమయంగా కన్పించవచ్చు. ఆనందాన్ని కనుగొన డానికి రచయిత ప్రతి మార్గంలోను ప్రయత్నించి, విఫలుడయ్యాడు. "సమస్తము వ్యర్థము" అనే తీర్మానానికి అతడు వచ్చి చేరుకున్నాడు. ("వ్యర్థము" అంటే, "ఖాళీ, నిష్ప్రయోజనము"). "వ్యర్థము, వ్యర్థము" అనే ప్రయోగాలు గ్రంథంలో 34 సార్లు ఉపయోగించబడ్డాయి. రచయిత యొక్క దృక్పథాన్ని మనం అర్థం చేసికోవాలి. "సూర్యుని క్రింద" అనే మాటలు 31 సార్లు కన్పిస్తాయి. అతని దృక్పథాన్ని అర్థం చేసికొనడానికి యిది కీలకమైన ప్రయోగం. "సూర్యుని క్రింద" (అంటే, ఈ జీవితంలో) అంతా వ్యర్థమే. ఈ జీవిత కాలంలోని వాటియందు సంతోషాన్ని కనుగొనాలని ప్రయత్నించేవారికి ఈ గ్రంథం శక్తివంతమైన సందేశాన్ని యిస్తుంది (లూకా 12:15; ఫిలిప్పీయులకు 4:11). సంతోషాన్ని కొనుగొనడానికి ఈ జీవితాన్ని దాటి చూడవలసియుందని ఈ గ్రంథం సూచిస్తుంది. "దేవుడు" అనే పదం 40 సార్లు ఉపయోగించబడింది. "సూర్యుని" దాటి "దేవునివైపు" మనం చూడవలసియుంది; అప్పుడు జీవితానికి అర్థం ఉంటుంది (12:13; రోమా 8:18–25).

ఈ గ్రంథాన్ని సొలొమోను వృద్ధాప్యంలో రచించినట్టు పారంపర్యం అంటుంది. తన ముసలితనంలో సొలొమోను తొలిగిపోయిన తరువాత మారుమనస్సు పొందినట్లు చరిత్ర రచనలు (1 రాజులు, 2 దినవృత్తాంతములు) రికార్డు చేయలేదు; ఒకవేళ ఈ గ్రంథమే మారుమనస్సుకు అతని ఆక్రందనయై ఉండవచ్చు.

యూదుల పారంపర్యం ప్రకారం, పరమగీతాన్ని సొలొమోను తన యవ్వనకాలంలో వ్రాశాడు. రచన సమయానికి, పెండ్లికుమారుడు (సొలొమోను కావచ్చు) కొద్దిమంది భార్యలను మాత్రమే కలిగియుండవచ్చు (6:2, 3, 8), ఇది నిజమైయుండవచ్చు. ప్రసంగిలోవలె కాక ఈ గ్రంథంలో జీవితమందు సొలొమోను అభిలాషతో నింపబడినవాడై ఉంటాడు. తన పెండ్లికుమార్తె కొరకు సొలొమోను తన ప్రేమను సెలెబ్రేట్ చేస్తున్నట్టు కన్పిస్తుంది. సొలొమోను యొక్క వివాహాలన్నీ రాజకీయంగా ఉద్దేశింపబడినవైయున్నందున, ప్రేమకొరకు వివాహం చేసికొనడం అతనికి ప్రత్యేకంగా తోచినట్టుంది.

గీతంలో ఎవరు మాట్లాడుతున్నది గ్రహించడం తరచుగా కష్టమౌతుంది. హెబ్రీ పాఠం స్త్రీ పురుషుల పాయింటింగ్స్‌ను కలిగి ఉంది. తరచుగా అది వ్యక్తులనుండి గుంపును సూచిస్తుంది. ఈ పాఠ భేదాలు సహాయకంగా ఉంటాయి.

వివాహంతో కూడిన ప్రేమ యొక్క ప్రాముఖ్యతను దేవుడు గుర్తిస్తాడనేది ఈ గ్రంథాన్ని పరిశీలించడానికి గల సులభమైన మార్గం. ఇశ్రాయేలుపట్ల దేవుడు తన ప్రేమను వెల్లడించే దృష్టాంతముగా యూదులు దీనిని గ్రహిస్తారు. ఇశ్రాయేలీయులు దేవుడు ఎంచుకున్న ప్రత్యేకమైన జనం. కనుక, అయితే దేవునికి వీరు మాత్రం ఒకే ఒక్క జనం కారు. (దేవుడు సమస్త జనులపట్ల అక్కర కలిగియున్నారు, యోనా గ్రంథం చూపినట్టు), ఈ వ్యాఖ్యానము సాధారణమైన బైబిలు సత్యాన్ని అతిక్రమించదు. అనేకమంది క్రైస్తవ వ్యాఖ్యానకర్తలు సంఘముపట్ల క్రీస్తు ప్రేమను యిది కనుపరచుతుందని వ్యాఖ్యానిస్తారు. అయితే ఈ ఐడియా ప్రధానమైన సమస్యను రేకెత్తిస్తుంది. ఇది అనేకులకు సంఘం అంటే ఏక ప్రేమను కలిగిస్తుంది, అది వాస్తవం కాదు (మత్తయి 16:18; అపొస్తలుల కార్యములు 20:28; ఎఫెసీయులకు 1:22, 23; 5:23, 25). సాధారణంగా, యివ్వబడిన లేఖన భాగం యొక్క సరళమైన దృక్పథం సరియైనది.

**అవుట్‌లైన్స్**

ప్రసంగిని అవుట్‌లైన్ చేయడం కష్టం. మరియు పరమగీతం మీద పలు విధములైన భావాలున్నాయి. ఈ క్రిందివాటికి ఒక్కొక్క పంథాను చూపడం జరిగింది:

**ప్రసంగి**

తొలి పలుకు (1:1–11).

I. సొలొమోను జ్ఞానమందు సంతోషాన్ని వెదకుతాడు (1:12–18).

II. ఐశ్వర్యమందును, రాజరికమందును సంతోషాన్ని వెదకుతాడు (2, 3).

III. ప్రాధాన్యతలో, అధికారంలో, అంతస్థులో సంతోషాన్ని వెదకుతాడు (4-6).

IV. భూసంబంధమైన, నిషేధింపబడినవాటిలో సొలొమోను సంతోషాన్ని వెదకుతాడు (7, 8).

V. వీటిలో సంతోషము లేదనే నిర్ణయానికి సొలొమోను వస్తాడు, కాని బాధ్యతపట్ల భక్తి రాబోవు జీవితానికి సిద్ధపాటు జీవితంలో అవసరమంటాడు (9:1-12:7).

గ్రంథాంతపు తుది పలుకు (12:8-14).

**పరమగీతము**

I. దృశ్యం ఒకటి: రాజ నగరిలో (1:2-2:7).

II. దృశ్యం రెండు: ఉత్తర పాలస్తీనాలోని వసంతకాలంలో తన వివాహంనాటి తొలి దినాలను పెండ్లి కుమార్తె జ్ఞాపకం చేసికొంటుంది (2:8-3:5).

III. దృశ్యం మూడు: పెండ్లి కుమార్తె రాజనగరుకు వచ్చినప్పుడు, వివాహ దినాన్ని రచయిత జ్ఞాపకం చేస్తున్నాడు (3:6-5:1).

IV. దృశ్యం నాలుగు: రాజ నగరునకు తిరిగి వచ్చిన సెట్టింగ్, పెండ్లికుమార్తె తన ప్రేమను గూర్చి పాడుతుంది; తన ప్రేమ కలాపంనాటి దినాలకు తిరిగి రావాలని ఆమె కోరుకొంటుంది (5:2-8:4).

V. దృశ్యం అయిదు: ఉత్తర పాలస్తీనాలోని యింటిలో తిరిగి (8:5-14).

**మనకు పాఠాలు**

ప్రసంగిలోను, పరమగీతంలోను మెస్సీయాకు నేరైన రెఫరెన్సులు ఏవీలేవు, కాని జీవితానికి అర్థం యిచ్చేది యేసు అన్న విషయం మనం ఎల్లప్పుడు మనస్సులో ఉంచుకోవాలి (లూకా 11:31), మరియు మన వివాహాలు ఎలాటివైయుండగలవో ఆయన చేస్తారు!

---

## జీవితాన్ని అర్థ సహితం చేయడం (ప్రసంగి 3:1-15)

ప్రసంగిలో బాగా తెలిసిన భాగం 3:1-9, యిలా ఆరంభమయ్యింది, "ప్రతిదానికి సమయము కలదు. ఆకాశము క్రింద ప్రతి యత్నమునకు సమయము కలదు" అంటూ

కొన్ని ఉదాహరణలు కోట్ చేయబడ్డాయి: "పుట్టుటకు చచ్చుటకు; నాటుటకు నాటబడినదానిని పెరికివేయుటకు; చంపుటకు బాగుచేయుటకు; ... ఏడ్చుటకు నవ్వుటకు; ... వెదకుటకు పోగొట్టుకొనుటకు; దాచుకొనుటకు పారవేయుటకు; ... మౌనముగా నుండుటకు మాటలాడుటకు; ప్రేమించుటకు ద్వేషించుటకు; యుద్ధము చేయుటకు సమాధానపడుటకు ..." జీవితమంతా ముందుగానే నిర్ణయించబడినట్టు ఈ భాగాన్ని తీసికొని కొందరు పండితులు ఉపదేశిస్తారు. కాని మానవ స్వేచ్ఛా ప్రవృత్తిని అది తీసివేస్తుంది. ప్రతిదానికి తగిన సమయం ఉన్నట్లు ఈ వచనాలు నొక్కి చెప్తున్నట్టు కొందరు అంటారు. ఈ పాయింటును సొలొమోను పలుమార్లు అంటాడు (3:11: 8:5, 6; 11:9; 12:1). సందర్భం వ్యతిరేకంగా ఉన్నందున (2:26; 3:9, 10ఎ), జీవితం విసుగుదలతో కూడినదైయున్నట్టి భావం వస్తుంది. ఏదీ నిలిచినట్టు లేదు; మంచి చెడ్డ ఒకదానినొకటి రద్దు చేసినట్టు కన్పిస్తాయి.

జీవితంలో ఏదైనా అర్థ సహితం చేయబడుతుందా? 1-9ని, గ్రంథంలోనే అర్థవంతమైన భాగం వెంబడిస్తుంది. భూసంబంధమైన చీకటిలో గుండా పరలోక సంబంధమైన సూర్యకాంతి ప్రసరించబడినప్పుడు, ప్రసంగిలో అరుదైన సంఘటనయై యుంటుంది. 10-15 వచనాల్లో జీవితాన్ని అర్థ సహితం చేసే నాలుగు సలహాలను మనం చూస్తాం.

I. జరిగే సమస్తంలో దేవుని చేయి ఉందని తెలిసికో (3:10).
   A. 3:1-9లో దేవుని నామము ప్రస్తావించబడలేదు. ఇప్పుడు ప్రస్తావించబడింది.
   B. జరిగే సమస్తంలో దేవుని ఏర్పాటు మనుష్యులు "అభ్యాసం" చేయాలి.

II. జరిగే సమస్తంలో విలువ ఉందని గ్రహించు (3:11).
   A. 3:1-8లో వాటి కాలంలో సమస్తము "రమ్యంగా" ఉంటాయి ("రమ్యము" అనేది అక్షరార్థమైన హెబ్రీ). అన్నివేళల మనం సౌందర్యాన్ని చూడకపోవచ్చు. కాని రోమా 8:28 యోచించు.
   B. సంభవించేవాటన్నిటిలో విలువ ఉంది: ఈ లోకము మన యిల్లు కాదు అనే వాస్తవంతో మనం యింప్రెస్ చేయబడ్డాం. దేవుడు మన హృదయాల్లో నిత్యత్వాన్ని ఉంచాడు. గనుక ఈ లోకం ఎన్నడూ సంతృప్తిపరచదు.

III. మనం ఎంజాయ్ చేయవలసిన ఎంతో మంచి ఈ జీవితంలో ఉన్నట్టు గ్రహించాలి (3:12, 13).
   A. 3:1-8 వైపు మరోసారి చూడు. ఆనంద సమయం వెంట దుఃఖ సమయం వస్తుంది దుఃఖ సమయాలను ఆనంద సమయాలు కూడ వెంటాడతాయి. ఏదో ఒకదాన్ని ఎల్లప్పుడు మనం ఎదురు

చూడవలసియుంటుంది.

B. 3:13 యొక్క అల్ప సంతోషాలను గమనించు; వీటిని బహు దీనులు కూడ కలిగియుంటారు. జీవితంలో సింపుల్ సంగతులను ఎంజాయ్ చేయ నేర్చుకోవాలి (ఫిలిప్పీయులకు 4:11); ఇవి మనకొరకు దేవుని ఈవులైయున్నాయి.

IV. దేవునియందు నమ్మికయుంచ నేర్చుకో – సమస్తాన్ని ఆయన చేతులకు అప్పగించుకో (3:14, 15).

A. 15వ వచనం జీవితపు అంతములేని రిపిటిషన్ను (వల్లించడాన్ని) తిరిగి సూచిస్తుంది. సమస్తం దేవుని వశంలో ఉన్నట్టు ముఖ్యమైన యోచనను చేర్చుతుంది.

B. దేవుడు ఏదైనా చేసినప్పుడు ఎరుగుడని 14వ వచనం అంటుంది.

1. అది శాశ్వతమైనది.
2. అది పరిపూర్ణమైనది.
3. దానికి ఉద్దేశముంది.

C. దేవుడు సమస్తాన్ని ఏలువాడు గనుక, మనం కొన్ని తీర్మానాలను చేయవచ్చు:

1. మనకు దేవుడు కావాలి; ఆయన లేకుండ, సమస్తం దుష్ట చేష్టల పరంపరయే.
2. ఆయనకు భయపడి, ఘనపరచి, ఆయన చిత్తాన్ని జరిగించాలి (12:13).
3. ఆయనయందు నమ్మికయుంచి ఆయన చేతులకు సమస్తాన్ని అప్పగించుకోవాలి.

ముగింపు

ప్రసంగి 3:1–15 మనలను మన స్థానంలో ఉంచుతుంది. అది మనలను అణుకువ గలవారలనుగా చేస్తుంది. అంతేకాదు అది నమ్మికతో మనలను నింపుతోంది కూడా. మనం ఏమీ లేనివారం, దేవుడు సర్వమైయున్నాడు. ఆయనయందు అంతయు రైటే!